## క్లుప్తంగా

### కర్ణమామిడిలో 'కమ్యూనిటీ కాంటాక్ట్'



స్థానికులతో మాట్లాడుతున్న ఎస్సై

మంచిర్యాలరూరల్(హాజీపూర్): మండలంలోని కర్ణమామిడి గ్రామంలో రామగుండం సీపీ రెమారాజేశ్వరి ఆదేశాల మేరకు హాజీపూర్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం రాత్రి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. స్థానికులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. తనిఖీల్లో భాగంగా 22ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై నరేశ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రజల రక్షణ పోలీసుల బాధ్యత అని గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తే, సమాచారం అందించాలని సూచించారు. కొత్త వారు అద్దెకు వస్తే పూర్తి సమాచారం తీసుకున్న తర్వాతనే ఇంటిని అద్దెకివ్వాలన్నారు. యువత చెడు అలవాట్లకు బానిసలుగా మారి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొట్టె మహేందర్, పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

### విజయవంతం చేయండి

నస్పూర్: సెప్టెంబర్ 2న నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించే అఖిల భారత అయ్యప్ప ధర్మ ప్రచార మహాసభ (ఏబీఏపీ) మంచిర్యాల జిల్లా సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని ఏబీఏపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కొండు నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి మట్టపల్లి సంపత్‌రావు, కోశాధికారి అక్కెనపల్లి రవీందర్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఏపీ, టీఎస్ కన్వీనర్ రాచర్ల రమేశ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమల్‌రావు, ప్రధాన కార్యదర్శి పుల్లంరాజు, కోశాధికారి గంగాధర్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని బ్రాంచిల అయ్యప్ప భక్తులు, ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### ఓటరుగా నమోదు చేసుకోవాలి

దండేపల్లి: 2023 అక్టోబర్ 1నాటికి 18ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని మంచిర్యాల ఆర్డీవో పడాల రాములు తెలిపారు. దండేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం బీఎల్‌వోలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 2, 3తేదీల్లో పోలింగ్ కేంద్రాల వద్ద బీఎల్‌వోలు అందుబాటులో ఉండి, కొత్త ఓటర్ల నుంచి దరఖాస్తులు, సవరణలకు సంబంధించిన దరఖాస్తులు కూడా తీసుకోవాలన్నారు. తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో మల్లేశం, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

### చీరల పంపిణీ


మంచిర్యాలటౌన్: మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, తన తండ్రి కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం 25మంది మహిళలకు డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పీఎస్సార్ బతుకమ్మ సందర్భంగా చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు మాట్లాడుతూ.. మంచిర్యాల నియోజకవర్గంలోని దండేపల్లి మండలం తాళ్లపేట్ గ్రామం నుంచి శుక్రవారం నుంచి చీరల పంపిణీని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గం మొత్తంగా లక్ష చీరల పంపిణీ ఉంటుందన్నారు.

### మార్కండేయస్వామికి పూజలు

దండేపల్లి: శ్రావణమాసంలో వచ్చే పౌర్ణమిని జంధ్యాల పౌర్ణమిగా కూడా పిలుచుకుంటారు. దండేపల్లి పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో మార్కండేయస్వామి ఆలయంలో నూలుపోగుతో వడికిన జంధ్యాలను(యజ్ఞోపవీతం) పద్మశాలీ కులస్తులు గురువారం సామూహికంగా ధరించారు. అనంతరం మార్కండేయ స్వామికి పూజలు చేశారు.

జన్నారం: మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో పద్మశాలీ కులస్తులు జంధ్యాల పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిపి, యజ్ఞోపవీతం ధారణ చేశారు.

### హెచ్‌ఎంఎస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



ర్యాలీ చేస్తున్న హెచ్‌ఎంఎస్ నాయకులు

జైపూర్: మండలంలోని ఇందారం ఐకే1ఏ గనిపై హెచ్‌ఎంఎస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం 11వ వేజ్ బోర్డుకు సంబంధించిన 23నెలల బకాయిలు, లాభాల వాటాను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో హెచ్‌ఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు తిప్పారపు సారయ్య, హెచ్‌ఎంఎస్ నాయకులు పెద్దన్న, సమ్మయ్య, సురేశ్, శ్రీను, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్యకు రాఖీ కడుతున్న సోదరీమణులు



కిష్టంపేటలో అన్నదమ్ములకు హారతి ఇస్తున్న అక్కాచెల్లెళ్లు



జైపూర్: అన్నకు రాఖీ కడుతున్న చెల్లెలు

# ఘనంగా రక్షాబంధన్

భీమారం/దండేపల్లి/జన్నారం/కోటపల్లి/చెన్నూర్/చెన్నూర్‌రూరల్/బెల్లంపల్లి/కాసిపేట/నస్పూర్/జైపూర్/పాతమంచిర్యాల/భీమిని/మంచిర్యాలటౌన్/తాండూర్: అన్నాచెలెళ్లు, అక్కాతమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే రక్షాబంధన్ వేడుకలను జిల్లా వ్యాప్తంగా గురువారం ఘనంగా జరుపుకొన్నారు. మహిళలు ఇళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నయ్యలు, తమ్ముళ్లకు, అక్కలు, చెల్లెలు రాఖీలు కట్టి సోదరభావాన్ని చాటుకున్నారు. నుదుట తిలకందిద్ది రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. ఇందుకు ఆప్యాయతగా సోదరులు బహుమానం ఇచ్చారు. అనంతరం నీవు నాకు రక్ష, నేను నీకు రక్షా అంటూ ఒకరినొకరు రాఖీ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. చెన్నూర్‌లో మున్సిపల్ వైస్‌చైర్మన్ నవాజ్‌కు చైర్‌పర్సన్ అర్చనరాంలాల్‌గిల్డా రాఖీ కట్టి ఆత్మీయత పంచారు. శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో జీఎం సంజీవరెడ్డికి మంచిర్యాల బ్రహ్మకుమారీలు బీకే పద్మ, బీకే సిందూజా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్‌కు తన సోదరి రాఖీ కట్టి ఆయన ఆశీర్వాదం తీసుకుంది. మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్యకు ఆయన చెల్లెల్లు అన్నం వినోద, సోరం విజయ, నార్ల లక్ష్మిలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న మహిళా కార్మికులు, యూనియన్ గౌరవ అధ్యక్షుడు సుదమల్ల హరికృష్ణకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీపౌర్ణమి సందర్భంగా ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. ప్రతి ఇళ్ల లోగిళ్లు అక్కాచెల్లెళ్ల రాకతో కొత్తశోభను సంతరించుకుంది.



మున్సిపల్ కార్మికుల అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడికి రాఖీ కడుతున్న మహిళా కార్మికులు





నస్పూర్ మున్సిపల్ వైస్‌చైర్మన్‌కు రాఖీ కడుతూ..



పాతమంచిర్యాల: సోదరులకు రాఖీలు కడుతూ..



దండేపల్లి: ఎంపీపీ శ్రీనివాస్ ఇంట్లో రాఖీ వేడుకలు



బెల్లంపల్లి: ప్రవీణ్‌కు రాఖీ కడుతున్న సోదరి



కన్నెపల్లిలో...



కోటపల్లిలో...



భీమారంలో...



బెల్లంపల్లిలో తమ్ముడికి రాఖీ కడుతున్న సోదరీమణులు



జీఎం సంజీవరెడ్డికి రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీలు



జన్నాపూర్‌లో...



చెన్నూర్ మున్సిపల్ వైస్ చైర్మన్‌కు రాఖీ కడుతున్న చైర్‌పర్సన్ అర్చనరాంలాల్‌గిల్డా



బెల్లంపల్లి: వన్‌టౌన్ ఎస్‌హెచ్‌ఓ శంకరయ్య చేతికి రాఖీ కడుతున్న కూతురు



తాండూర్‌లో రాఖీ వేడుకల్లో చిన్నారులు



కాసిపేట: లంబాడితండాలో సోదరులకు స్వీట్లు తినిపిస్తున్న సోదరీమణులు

## కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి

జన్నారం: టికెట్ ఎవరికి కేటాయించిన పార్టీ ఆదేశానుసారంగా కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు జాదవ్ రాంకిషన్ నాయక్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. ఖానాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంగా ఉందని, మరింత బలోపేతం చేయడానికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. జన్నారం మండలవాసిగా మండలానికి డిగ్రీ కళాశాల, అటవీ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానని తెలిపారు. తాను ఖానాపూర్ కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నానని, టికెట్ ఇస్తే గెలిచి చూపుతానని పేర్కొన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు నందునాయక్, నాయకులు ఇందయ్య, రమేశ్, బాలరాజు, గంగన్న యాదవ్, కనకరావు, లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జాదవ్ రాంకిషన్

### సమస్యలు తెలుసుకునేందుకే పల్లెనిద్ర

భీమారం: పల్లెలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకే పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టినట్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు రాజారమేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని కొత్తపల్లి గ్రామానికి రాగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. బుధవారం రాత్రి కార్యకర్తలతో కలిసి పల్లెనిద్ర చేశారు. అనంతరం ప్రభుత్వ విధానాలు సక్రమంగా లేవని, ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.

### నేడు 'చలో జీఎం ఆఫీస్'

కాసిపేట: సింగరేణి కార్మికులకు 23నెలల ఎరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన జీఎం కార్యాలయాల ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయాలని గురువారం ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేష్ కోరారు. అన్ని జీఎం కార్యాలయాల ఎదుట ధర్నా కార్యక్రమానికి ఏఐటీయూసీ పిలుపునిచ్చినట్లు తెలిపారు.

### నేడు సీపీఎస్ రద్దు చేయాలని నిరసన

మంచిర్యాలఅర్బన్: సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యచరణ సమితి (జాక్టో) ఆధ్వర్యంలో పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో నల్లబ్యాడ్జీలతో నిరసన చేపట్టనున్నట్లు ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శంకర్‌గౌడ్, వెంకటేశ్వర్లు తెలిపారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు కార్డన్ సెర్చ్



మాట్లాడుతున్న ఏసీపీ తిరుపతిరెడ్డి

మంచిర్యాలక్రైం: శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కార్డన్‌సెర్చ్‌లు నిర్వహిస్తున్నట్లు ఏసీపీ తిరుపతిరెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆండాళమ్మ కాలనీలో గురువారం సాయంత్రం ప్రత్యేక బలగాలతో నిర్బంధ తనిఖీలు నిర్వహించారు. రామగుండం సీపీ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు స్థానిక డీసీపీ సుధీర్ రాంనాథ్‌కేకన్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని 45వాహనాలను సీజ్ చేశారు. అనంతరం కాలనీ ప్రజలతో సమావేశం నిర్వహించి ప్రజల సమస్యలపై ఏసీపీని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా కార్డన్‌సెర్చ్ నిర్వహించామన్నారు. అక్రమ వ్యాపారాలను, అసాంఘిక కార్యకలాపాలను నిరోధించడమే లక్ష్యమని తెలిపారు. నేరరహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పోలీసు శాఖ 24/7పని చేస్తుందని అన్నారు. అనుమానితులు, కొత్త వ్యక్తులపై నిఘా ఉంచి వారు ఉన్న ప్రదేశాలను సోదాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తనిఖీల్లో సీఐ రాజు, ఎస్సైలు రాజేందర్, జగదీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షిప్త వార్తలు

### కాసిపేట గనిపై కార్మికులకు సన్మానం

కాసిపేట: మందమర్రి ఏరియా కాసిపేట గనిపై ఉద్యోగ విరమణ పొందిన కోల్‌కట్టర్‌లు కందుల రాజమొగిళి, బుద్దే భూమయ్య, ట్రామర్ పొన్నాల వెంకటి కార్మికులను గురువారం అధికారులు, కార్మిక సంఘాల నాయకులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గని మేనేజర్ అల్లావుద్దీన్, రక్షణాధికారి సునీల్‌కుమార్, సంక్షేమాధికారి జీశాన్, కార్మిక సంఘాల నాయకులు మల్లేష్, బియ్యాల వెంకటస్వామి, మీనుగు లక్ష్మీనారాయణ, భైరి శంకర్, సమ్మయ్య, అధికారులు, సూపర్‌వైజర్లు, కార్మికులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చంద్రమోహన్‌గౌడ్

మంచిర్యాలఅర్బన్: జైగణేశ్ భక్త సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మంచిర్యాలకు చెందిన చంద్రమోహన్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు జై గణేష్ భక్తసమితి జాతీయ అధ్యక్షుడు జైన్‌కుమార్ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చంద్రమోహన్‌గౌడ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మట్టిగణపతులను పూజించాలని కోరారు.

### ఉపవాస ప్రార్థనలు ప్రారంభం

కాసిపేట: పదేళ్లుగా ప్రతి సంవత్సరం కల్వరీ మినిస్ట్రీలో పాస్టర్ ప్రవీణ్, సిస్టర్ షారోన్‌ల ఆధ్వర్యంలో చేపడుతున్న 50రోజుల ఉపవాస ప్రార్థనలు గురువారం ఉదయం ప్రారంభమయ్యాయి. ప్రజలందరూ క్షేమంగా ఉండాలని శాంతి ప్రార్థనలు చేసి పావురాలు ఎగురవేసి దీక్షలు ప్రారంభించారు.

### అన్నదానం

మంచిర్యాలటౌన్: మంచిర్యాల వాసవి క్లబ్, వాసవి యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో పౌర్ణమిని పురస్కరించుకుని గురువారం జిల్లా కేంద్రంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

### ఆర్థికసాయం

భీమారం: మండల కేంద్రానికి చెందిన గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థి దాసరి ప్రకాశ్ పక్షవాతంతో బాధపడుతున్నాడు. ఆర్థికంగా వెనుకబడి ఉండడంతో గురువారం ఆయన స్నేహితులు రూ.22వేల నగదు ఆర్థికసాయం అందజేశారు.